
# తిరిగి రాలేని స్థితిలో పాపి



అమేజింగ్ 27 ఫ్యాక్ట్స్ స్టడీ గైడ్



**ఒక** గగన విహారి విమానం తలుపు అంచుకు అడుగుపెట్టి, విమానం నుండి దూకినప్పుడు, వెనక్కి తిరిగేది లేదని ఆమెకు తెలియును. ఆమె చాలా దూరం పోయింది, మరియు ఆమె పారాషూట్‌కి పట్టీ కట్టుకోవడం మరచిపోతే, ఏదీ ఆమెను రక్షించలేదు మరియు ఆమె ఖచ్చితంగా భయానక మరణానికి పడిపోతుంది. ఎంత విషాదం! కానీ ఒక వ్యక్తికి సంభవించే మరింత దారుణమైన విషయం కూడా ఉంది. నిజమే, దేవునితో మీ సంబంధంలో తిరిగి రాలేకపోవడం చాలా దారుణం. ఇంకా లక్షలాది మంది ఈ దశకు చేరుకుంటున్నారు మరియు అది వారికి తెలియదు! మీరు వారిలో ఒకరు కాగలరా? అటువంటి దుస్థితికి దారితీసే భయంకరమైన పాపం ఏమిటి? దేవుడు దానిని ఎందుకు క్షమించలేదు? స్పష్టమైన మరియు చొచ్చుకుపోయే నిరీక్షణతో నిండిన సమాధానం కొరకు ఈ మనోహరమైన స్టడీ గైడ్ పత్రికను చదవడానికి కొద్ది నిమిషాలు తీసుకోండి.

## 1 దేవుడు క్షమించలేని పాపం ఏమిటి?

**"మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును గాని ఆత్మ విషయమైన దూషణకు పాపక్షమాపణ లేదు" (మత్తయి 12:31).**



**జవాబు :** దేవుడు క్షమించలేని పాపం "ఆత్మ విషయమైన దూషణ." కాని "ఆత్మ విషయమైన దూషణ" అంటే ఏమిటి? ఈ పాపం గురించి ప్రజలకు చాలా భిన్నమైన నమ్మకాలు ఉన్నాయి. కొందరు ఇది నరహత్య అని; కొందరు, పరిశుద్ధాత్మను ద్వేషించడం అని; కొందరు, ఆత్మహత్య చేసుకోవడం అని; కొందరు, పుట్టబోయే బిడ్డను చంపడం అని; కొందరు, క్రీస్తును తిరస్కరించడం అని; కొందరు, ఘోరమైన, చెడ్డ చర్య అని; మరికొందరు, అబద్ధపు దేవునిని ఆరాధించడం అని నమ్ముతారు. తదుపరి ప్రశ్న ఈ కీలకమైన విషయంపై కొంత సహాయకారిగా ఉంటుంది.



హత్య, భయంకరమైనది అయినప్పటికీ, దేవుడు క్షమించలేని పాపం కాదు.

## 2 పాపము మరియు దూషణ గురించి బైబిలు ఏమి చెప్పుచున్నది?

**"మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును" (మత్తయి 12:31).**

**జవాబు :** అన్ని రకాల పాపాలు, దూషణలు క్షమించబడతాయని బైబిలు చెప్పుచున్నది. కాబట్టి 1వ ప్రశ్నలో జాబితా చేయబడిన పాపాలలో ఏదీ దేవుడు క్షమించలేని పాపం కాదు. ఏ విధమైన చర్య కూడా క్షమించరాని పాపం కాదు. వినుటకిది విరుద్ధమైనదిగా అనిపించవచ్చు, కానీ ఈ క్రింది రెండు ప్రకటనలు నిజం :

I. ఏదైనా మరియు ప్రతి రకమైన పాపం మరియు దూషణ క్షమించబడతాయి.

II. దేవుని పరిశుద్ధాత్మకు వ్యతిరేకంగా దూషణ లేదా పాపం క్షమించబడదు..

### యేసు రెండు ప్రకటనలు చేశాడు

యేసు ప్రభువు మత్తయి 12:31లో లో రెండు ప్రకటనలు చేసాడు, కాబట్టి ఇక్కడ లోపం లేదు. ప్రకటనలను సమన్వయం చేయడానికి, మనము పరిశుద్ధాత్మ యొక్క పనిని కనుగొనాలి.



## 3 దేవుని పరిశుద్ధాత్మ యొక్క పని ఏమిటి?

**"ఆయన (దేవుని పరిశుద్ధాత్మ) వచ్చి, పాపమును గూర్చియు, నీతిని గూర్చియు, తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును." "ఆయన ... మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" (యోహాను 16:8, 13).**

**జవాబు :** పరిశుద్ధాత్మ యొక్క పని ఏమిటంటే, పాపమును గూర్చి మనల్ని ఒప్పుకొనజేసి సర్వసత్యములోనికి నడిపించడం. పరిశుద్ధాత్మ మారుమనస్సుకు దేవుని ప్రతినిధియై యున్నాడు. పరిశుద్ధాత్మ లేకుండా, ఎవరూ పాపానికి దుఃఖించరు, ఎవ్వరూ మారుమనస్సు పొందరు.




## 4 పరిశుద్ధాత్మ పాపమును గూర్చి మనలను ఒప్పుకొనజేసినప్పుడు, క్షమించబడటానికి మనం ఏమి చేయాలి?

**“మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును” (1 యోహాను 1:9).**

**జవాబు :** పాపమును గూర్చి దేవుని పరిశుద్ధాత్మ చేత ఒప్పుకొనజేయబడినప్పుడు, క్షమింపబడుటకు మన పాపాలను ఒప్పుకొనవలెను. మనము వాటిని ఒప్పుకున్నప్పుడు, దేవుడు క్షమించడమే కాదు, సమస్త దుర్నీతి నుండి ఆయన మనలను పవిత్రపరుస్తాడు. మీరు చేయగలిగే ఏ ప్రతి పాపాన్ని క్షమించటానికి దేవుడు ఎదురుచూస్తూ సిద్ధంగా ఉన్నాడు (కీర్తనలు 86:5), కానీ మీరు దానిని ఒప్పుకొని వదిలివేస్తేనే.

## 5 పరిశుద్ధాత్మ చేత ఒప్పుకొనజేయబడినప్పుడు మన పాపాలను ఒప్పుకోకపోతే ఏమి జరుగుతుంది?

**“అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును” (సామెతలు 28:13).**



**జవాబు :** మన పాపాలను ఒప్పుకోకపోతే, యేసు మన పాపాలను క్షమించలేడు. అందువల్ల, మనం ఒప్పుకోని పాపం మనం ఒప్పుకునే వరకు క్షమించరానిది, ఎందుకంటే క్షమ ఎల్లప్పుడూ ఒప్పుకోలును అనుసరిస్తుంది. ఇది ఎప్పుడూ దానికి ముందు ఉండదు.

### పరిశుద్ధాత్మను ఎదిరించడంలో ఉన్న భయంకరమైన ప్రమాదం

పరిశుద్ధాత్మను ఎదిరించడం చాలా ప్రమాదకరమైనది, ఎందుకనగా ఇది పరిశుద్ధాత్మను పూర్తిగా తిరస్కరించడానికి దారితీస్తుంది, ఇది దేవుడు ఎప్పటికీ క్షమించలేని పాపం. ఇది తిరిగి రాదు. మనలో ఒప్పుకోలు తీసుకురావడానికి ఇచ్చిన ఏకైక ప్రతినిధి పరిశుద్ధాత్మ కాబట్టి, మనం ఆయనను శాశ్వతంగా తిరస్కరిస్తే, మన పరిస్థితి నిరీక్షణ లేనిదిగా ఉంటుంది. ఈ విషయం చాలా ముఖ్యమైనది, దేవుడు దానిని లేఖనములో అనేక రకాలుగా వివరించాడు. మీరు ఈ స్టడీ గైడ్ పత్రికను అన్వేషించడం కొనసాగిస్తున్నప్పుడు ఈ విభిన్న వివరణల కొరకు చూడండి.

## 6 పరిశుద్ధాత్మ మనలను పాపానికి ఒప్పుకొనజేసినప్పుడు లేదా క్రొత్త సత్యానికి నడిపించినప్పుడు, మనం ఎప్పుడు స్పందించాలి?



**జవాబు :** బైబిలు ఇలా చెప్పుచున్నది :

**I.** "నీ ఆజ్ఞలను అనుసరించుటకు నేను జాగుచేయక త్వరపడితిని" (**కీర్తన 119:60**). "నా మాట చెవిని పడగానే వారు నాకు విధేయులగుదురు" (**కీర్తన 18:44**).

**II.** "ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము" (**2 కొరింథీయులకు 6:3**).

**III.** "నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను" (**అపొస్తలుల కార్యములు 22:16**).

మనం పాపమును గూర్చి ఒప్పుకొనజేయబడినప్పుడు, దానిని తక్షణమే ఒప్పుకోవాలని బైబిల్ పదేపదే చెప్పుచున్నది. మరియు మనం క్రొత్త సత్యాన్ని తెలుసుకున్నప్పుడు, ఆలస్యం చేయకుండా అంగీకరించాలి.

## 7 తన పరిశుద్ధాత్మ వాదించడాన్ని గురించి దేవుడు ఏ గంభీరమైన హెచ్చరిక ఇస్తాడు?

**"నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు" (ఆదికాండము 6:3).**

**జవాబు :** పరిశుద్ధాత్మ పాపము నుండి తప్పుకొని దేవునికి విధేయత చూపమని ఒక వ్యక్తితో వాదించడం కొనసాగించడని దేవుడు గంభీరంగా హెచ్చరించుచున్నాడు.



*దేవుడు తన పరిశుద్ధాత్మ వారితో ఎల్లప్పుడును వాదించడని నోవహు దినములో ప్రజలను హెచ్చరించాడు, నేడు కూడ ఆయన వాదించడు.*



## 8 పరిశుద్ధాత్మ ఏ సమయంలో ఒక వ్యక్తితో వాదించడం ఆపును?

**"వినుచుండియు వినకయు గ్రహింపకయు నున్నారు. ఇందు నిమిత్తము నేను ఉపమానరీతిగా వారికి బోధించుచున్నాను" (మత్తయి 13:12, 13).**

**జవాబు :** ఒక వ్యక్తి తన స్వరాన్ని వినలేని పరిస్థితికి దిగజారి పోయినప్పుడు పరిశుద్ధాత్మ అతనితో మాట్లాడటం మానేస్తాడు. బైబిలు దీనిని వినుచుండియు వినకపోవుట అని వర్ణించుచున్నది. చెవిటి వ్యక్తి గదిలో అలారం గడియారాన్ని అమర్చడంలో అర్థం లేదు. అతడు దానిని వినడు. అదే విధంగా, అలారం గడియారపు మోతను పదేపదే ఆపివేయడం మరియు లేవకుండా ఉండటం ద్వారాఒక వ్యక్తి తనను తాను వినుకొని పరిస్థితికి తెచ్చుకోవచ్చు. అలా ఆగిపోయినప్పుడు అతడు పూర్తిగా వినని రోజు చివరికి వస్తుంది.

### దేవుని పరిశుద్ధాత్మను నిరోధించవద్దు

కనుక పరిశుద్ధాత్మ విషయంలో ఇదే జరుగుతుంది. మనం ఆయనను నిరోధిస్తూ ఉంటే, ఒక రోజు ఆయన మనతో మాట్లాడుతాడు, మనం ఆయనను వినము. ఆ రోజు వచ్చినప్పుడు, ఆత్మ విచారముగా మన నుండి దూరమవును ఎందుకనగా మనం ఆయన అభ్యర్థనలకు చెవిటివాళ్ళం అయ్యాము. మనం తిరిగిరాలేని స్థితికి దిగజారిపోయాము.

## 9 దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారా ప్రతి వ్యక్తికి వెలుగును (యోహాను 1:9) మరియు ఒప్పుకోలును (యోహాను 16:8) తెస్తాడు. పరిశుద్ధాత్మ నుండి ఈ వెలుగును పొందినప్పుడు మనం ఏమి చేయాలి?

**"పట్టపగలగు వరకు వేకువ వెలుగు తేజరిల్లునట్లు నీతిమంతుల మార్గము అంతకంతకు తేజరిల్లును. భక్తిహీనుల మార్గము గాఢాంధకారమయము" (సామెతలు 4:18, 19). "చీకటి మిమ్మును కమ్ముకొనకుండునట్లు మీకు వెలుగు ఉండగనే నడవుడి" (యోహాను 12:35).**



**జవాబు :** బైబిల్ నియమం ఏమిటంటే, పరిశుద్ధాత్మ మనకు కొత్త సత్యవెలుగును లేదా పాప ఒప్పుకోలును తెచ్చినప్పుడు, మనం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించాలి. మనం పొందుకున్నట్లుగా మనం స్పందించి, వెలుగులో నడుస్తుంటే, దేవుడు మనకు సత్యవెలుగును ఇస్తూనే ఉంటాడు. మనము నిరాకరిస్తే, మన వద్ద ఉన్న వెలుగు కూడా ఆగిపోయి, మనం చీకటిలో మిగిలిపోతాము. సత్యవెలుగును స్థిరముగా అనుసరించకుండ చివరిగా తిరస్కరించడం వల్ల వచ్చే చీకటి ఫలితం ఆత్మను తిరస్కరించడం, అది మనల్ని నిరాశ నిస్పృహాల్లో వదిలివేస్తుంది.



## 10 ఏ పాపమైనా పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైన పాపంగా మారగలదా?

**జవాబు :** అవును, ఏ పాపమునైనను ఒప్పుకోవటానికి మరియు విడిచిపెట్టడానికి మనం స్థిరంగా నిరాకరిస్తే, చివరికి మనం పరిశుద్ధాత్మ యొక్క అభ్యర్థనకు చెవిటివాళ్ళం అవుతాము మరియు తద్వారా తిరిగి రాలేని పరిస్థితికి దిగజారిపోవచ్చు. కొన్ని బైబిలు ఉదాహరణలు క్రింద ఇయ్యబడినవి :

**I.** యూదాకు క్షమించరాని పాపం ధనాపేక్ష (దురాశ) (**యోహాను 12:6**). ఎందుకు? దేవుడు దానిని క్షమించలేడన్నందుకా? లేదు! యూదా పరిశుద్ధాత్మను వినడానికి మరియు ఒప్పుకోవటానికి మరియు తన దురాశ యొక్క పాపాన్ని విడిచిపెట్టడానికి నిరాకరించినందున ఇది క్షమించరానిదిగా మారింది. చివరికి అతడు ఆత్మ స్వరానికి చెవిటివాడు అయ్యాడు.

**II.** లూసిఫర్ యొక్క క్షమించరాని పాపాలు అహంకారం (గర్వము) మరియు తనను తాను హెచ్చించుకునే తత్వము (**యెషయా 14:12-14**). దేవుడు ఈ పాపాలను క్షమించగలడు, లూసిఫరు ఆత్మ యొక్క స్వరాన్ని వినలేనంత వరకు వినడానికి నిరాకరించాడు.

**II.** పరిసయ్యుల క్షమించరాని పాపం యేసును మెస్సీయాగా అంగీకరించడానికి వారు నిరాకరించారు (**మార్కు 3:22-30**). యేసే మెస్సీయా అని – సజీవ దేవుని కుమారుడని హృదయపూర్వక ఒప్పుకోలుతో వారు పదేపదే ఒప్పించబడ్డారు. కానీ వారు తమ హృదయాలను కఠినతరం చేసారు మరియు మొండిగా ఆయనను రక్షకుడిగా మరియు ప్రభువుగా అంగీకరించడానికి నిరాకరించారు. చివరకు వారు ఆత్మ స్వరమునకు చెవిటివారైరి. అటు తరువాత ఒక దినమందు, యేసు ప్రభువు మరొక గొప్ప సూచకక్రియ జరిగించిన తరువాత, పరిసయ్యులు యేసు తన శక్తిని దెయ్యం (అపవాది) నుండి పొందాడని జనసమూహానికి చెప్పారు. క్రీస్తు తక్షణమే వారితో చెప్పినదేమనగా ఆయన సూచక క్రియ జరిగించే శక్తిని అపవాదిని అవలంభించుట ద్వారా వారు దేవుని పరిశుద్ధాత్మను దూషించి తిరిగి రాలేని స్థితికి దిగజారిపోయిరి అని వారితో చెప్పెను. దేవుడు వారిని సంతోషముగా క్షమించగలడు. కాని వారు దేవుని స్వరమును వినుటకు బ్రహ్మ చెవుడుగా తయారైనవారై ఇకపై చేరుకోలేని పరిస్థితికి దిగజారిపోయిరి.



### మనము పరిణామాలను ఎన్నుకోలేము

ఆత్మ తన విజ్ఞప్తిని చేసినప్పుడు, మనం స్పందించడానికి లేదా తిరస్కరించడానికి ఎంచుకోవచ్చు, కాని పరిణామాలను మనం ఎన్నుకోలేము. అవి నిర్ణీతమై యున్నవి. మనం స్థిరంగా స్పందిస్తే, మనం యేసువలె అవుతాము. పరిశుద్ధాత్మ దేవుని బిడ్డగా మనలను నుదిటిపై ముద్ర లేదా గుర్తు వేస్తాడు (**ప్రకటన 7:2, 3**), తద్వారా దేవుని పరలోక రాజ్యంలో మనకు స్థానం లభిస్తుంది. అయినప్పటికీ, మనం నిరంతరం స్పందించడానికి నిరాకరిస్తే, మనము పరిశుద్ధాత్మను దు:ఖపరుస్తాము – మరియు ఆయన మన విధిని ముద్రవేసి మనలను శాశ్వతంగా వదిలివేస్తాడు.

## 11 దావీదు రాజు భయంకరమైన రెండంతల పాపమైన వ్యభిచారం మరియు హత్య చేసిన తరువాత, అతడు వేదనతో కూడిన ఏ ప్రార్థన చేశాడు?

**"నీ పరిశుద్ధాత్మను నా యొద్దనుండి తీసివేయకుము" (కీర్తనలు 51:11).**



**జవాబు :** పరిశుద్ధాత్మను తన నుండి తీసివేయవద్దని అతడు దేవుడిని వేడుకున్నాడు. తన యొద్ద నుండి తీసివేయకుమని అతడు దేవునిని వేడుకొనెను ఎందుకు? ఎందుకనగా ఒక్కసారి పరిశుద్ధాత్మ అతనిని వీడిపోయిన యెడల; ఆ క్షణము నుండి అతడు నశించినవాడని అతనికి తెలుసు. దేవుని పరిశుద్ధాత్మ మాత్రమే అతనిని పశ్చాత్తాపమునకు మరియు పునరుద్ధరణకు నడిపించునని అతనికి తెలుసు, ఆయన స్వరానికి అతడు చెవిటి వాడాయెనేమో అని తలంచుకొని అతడు వణికిపోయెను. అతడు విగ్రహారాధనకు తిరిగి (హోషేయా4:17) ఆత్మ స్వరమును వినలేని పరిస్థితికి దిగజారిపోయినందున దేవుడు ఎఫ్రాయిమును చివరకు దూరంగా విడిచిపెట్టెనని బైబిలు వేరొక చోట చెప్పుచున్నది ఒక వ్యక్తికి సంభవించే అత్యంత విషాదకరమైన విషయం ఏమిటంటే, దేవుడు అతనిని దూరంగా విడిచిపెట్టడం. ఇది మీకు జరగనివ్వవద్దు.

## 12 థెస్సలొనీకాలోని సంఘానికి పౌలు ఏ గంభీరమైన ఆజ్ఞ ఇచ్చాడు?

**జవాబు :** పరిశుద్ధాత్మ యొక్క అభ్యర్థన ఒక వ్యక్తి మనస్సు మరియు హృదయంలో రగిలే అగ్ని లాంటిది. నీరు అగ్నిపై చూపే అదే ప్రభావం పాపం పరిశుద్ధాత్మపై చూపుతుంది. మనము పరిశుద్ధాత్మను విస్మరించి, పాపంలో కొనసాగుతున్నప్పుడు, మనము పరిశుద్ధాత్మ యొక్క అగ్నిపై నీరు చల్లుతాము. థెస్సలొనీకయులకు పౌలు చెప్పిన బరువైన మాటలు ఈ రోజు మనకు కూడా వర్తిస్తాయి. ఆత్మ యొక్క స్వరాన్ని వినడానికి పదేపదే నిరాకరించడం ద్వారా పరిశుద్ధాత్మ యొక్క అగ్నిని ఆర్పవద్దు. మంటలు ఆరిపోతే, మనం తిరిగి రాలేని స్థితిలోనికి దిగజారిపోతాము.



### ఏ పాపమైనా అగ్నిని ఆర్పివేయగలదు

ఒప్పుకొనని లేదా వదిలిపెట్టని ఏ పాపమైనను చివరికి పరిశుద్ధాత్మ యొక్క అగ్నిని ఆర్పివేయును. అది దేవుని పరిశుద్ధ ఏడవ దిన విశ్రాంతిదినమును గైకొనుట యందు నిరాకరణ కావచ్చును. ఇది మద్యం వాడకం కావచ్చు. మీకు ద్రోహం చేసిన లేదా గాయపడిన వ్యక్తిని క్షమించడంలో వైఫల్యం కావచ్చు. ఇది అనైతికత కావచ్చు. అది దేవుని దశమభాగము ఇచ్చుట యందు కావచ్చు. ఏ విషయములోనైనను దేవుని పరిశుద్ధాత్మ స్వరమును వినుట యందు తృణీకరణ పరిశుద్ధాత్మ యొక్క అగ్ని మీద నీరు చల్లును. అగ్నిని ఆర్పవద్దు. ఇంతకంటే పెద్ద విషాదం మరొకటి లేదు.



## 13 థెస్సలోనీక విశ్వాసులకు పౌలు ఏ ఇతర ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు?

**“దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్న వారిలో సాతాను కనుపరచు బలమును అనుసరించి యుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాషగల వారందరును శిక్షావిధి పొందుటకై,అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు” (2 థెస్సలొనీకయులకు 2:10-12).**

**జవాబు :** ఎంతటి శక్తివంతమైన, ఆశ్చర్యకరమైన మాటలివి! ఎవరైతే పరిశుద్ధాత్మ ద్వారా తేబడిన సత్యాన్ని మరియు ఒప్పుకోలును స్వీకరించుటకు నిరాకరించుదురో (ఆత్మ వారి నుండి వెడలిపోయిన తరువాత) వారు అబద్ధమును సత్యమని నమ్మడానికి ఒక గొప్ప మోసము చేయు శక్తిని పొందుకొనెదరని దేవుడు చెప్పాడు. ఇది హుందాగా ఉన్న ఆలోచన.

## 14 ఈ బలమైన మోసము చేయు శక్తులు పంపబడిన వారు తీర్పు దినమందు ఏ అనుభవాన్ని ఎదుర్కొంటారు?

**“ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయు వారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును” (మత్తయి 7:22, 23).**



**జవాబు :** ఎవరైతే “ప్రభువా, ప్రభువా” అని కేకలేస్తున్నారో వారు బహిష్కరించబడినారని తెలిసి ఆశ్చర్యపడి విస్మయ మొందెదరు. తాము రక్షింపబడినామని వారు సానుకూలంగా ఉంటారు. పరిశుద్ధాత్మ క్రొత్త సత్యాన్ని మరియు ఒప్పుకోలును తెచ్చినప్పుడు యేసు వారి జీవితాలలో ఆ కీలకమైన సమయాన్ని గుర్తుచేస్తాడు. ఇది నిజం అని తేటతెల్లముగా స్పష్టమవుతుంది. వారు ఒక నిర్ణయంపై కొట్టుమిట్టాడుతున్నందున ఇది వారిని రాత్రిళ్ళు నిద్రపోనీయకుండ చేసింది. వారు తమలో తాము ఎంత పోరాడియున్నారో! చివరికి, వారు “వద్దు” అని చెప్పేశారు. వారు పరిశుద్ధాత్మను వినడానికి నిరాకరించారు. అప్పుడు వారు నశించిపోయిప్పుడు వారు రక్షింపబడ్డారని భావించే బలమైన మోసము చేయు శక్తి వచ్చింది. ఇంతకన్నా పెద్ద విషాదం ఏమైనా ఉందా?

## 15 మనం నిజంగా నశించిపోయినప్పుడు మనం రక్షింపబడ్డామని నమ్మకుండా ఉండటానికి యేసు ఏ ప్రత్యేక హెచ్చరిక మాటలు చెప్పుచున్నాడు?

**"ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21).**



**జవాబు :** భరోసా ఉన్నవారందరూ ఆయన రాజ్యంలోకి ప్రవేశించరని, బదులుగా, తన చిత్తాన్ని చేసే వారు మాత్రమే యేసు గంభీరంగా హెచ్చరించాడు. మనమందరం రక్షణకు భరోసా కోరుకుంటున్నాము మరియు దేవుడు మనలను రక్షించాలని కోరుకుంటాడు! ఏదేమైనా, క్రైస్తవమతంలో ఈ రోజు ఒక తప్పుడు హామీ ఉంది, అది ప్రజలు పాపంతో జీవిస్తూనే ఉన్నప్పుడు రక్షణకు వాగ్దానం చేస్తుంది మరియు వారి జీవితాల్లో ఎటువంటి మార్పును వ్యక్తం చేయదు.

### యేసు విషయమును స్పష్టము చేయును

తన తండ్రి చిత్తాన్ని చేసేవారికి నిజమైన హామీ ఉంటుందని యేసు చెప్పాడు. మనము యేసును మన జీవితాలకు ప్రభువుగా మరియు పాలకుడిగా అంగీకరించినప్పుడు, మన జీవనశైలి మారుతుంది. మనము సంపూర్ణ నూతన సృష్టిగా అవుతాము (2 కొరింథీయులకు 5:17). మనము ఆయన ఆజ్ఞలను సంతోషంగా పాటిస్తాము (యోహాను 14:15), ఆయన చిత్తాన్ని చేస్తాము మరియు ఆయన నడిపించే మార్గమును సంతోషంగా అనుసరిస్తాము (1 పేతురు 2:21). ఆయన అద్భుతమైన పునరుత్థాన శక్తి (ఫిలిప్పీయులకు 3:10) మనలను ఆయన స్వరూపములోనికి మారుస్తుంది (2 కొరింథీయులకు 3:18). ఆయన మహిమగల శాంతి మన జీవితాలను నింపుతుంది (యోహాను 14:27). యేసు తన ఆత్మ ద్వారా మనలో నివసించడంతో (ఎఫెసీయులకు 3:16, 17), మనం "సమస్తమును చేయగలము" (ఫిలిప్పీయులకు 4:13) "అసాధ్యమైనది ఏదియు నుండదు" (మత్తయి 17:21).

### ఒక వైపు అద్భుతమైన నిజమైన హామీ మరొకవైపు నకిలీ హామీ

రక్షకుడు నడిపించు మార్గమును మనం అనుసరిస్తున్నప్పుడు, మనలను ఎవరూ తన చేతిలో నుండి తీయలేరని ఆయన (యోహాను 10:28) మరియు జీవ కిరీటము మన కొరకు ఎదురుచూస్తుందని (ప్రకటన 2:10) వాగ్దానం చేశాడు. యేసు తన అనుచరులకు ఎంత అద్భుతమైన, మహిమాన్వితమైన, నిజమైన భద్రత ఇస్తాడు! ఇతర పరిస్థితులలో వాగ్దానం చేయబడిన భద్రత ఏదైనా అది నకిలీ భద్రత. ఇది ప్రజలను పరలోక న్యాయపీఠము నొద్దకు, వారు నశించిపోయినను రక్షింపబడ్డారనే భావనతో నడిపిస్తుంది (సామెతలు 16:25).



## 16 తమ జీవితాలకు ప్రభువుగా అలంకరించుకునే తన నమ్మకమైన అనుచరులకు దేవుని దీవెనకరమైన వాగ్దానం ఏమిటి?

**"మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించును." "మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే" (ఫిలిప్పీయులకు 1:4; 2:13).**

**జవాబు :** దేవునికి స్తోత్రము! యేసును ప్రభువుగా మరియు వారి జీవితాలకు అధిపతిగా చేసుకునే వారికి ఆయన శాశ్వతమైన రాజ్యానికి సురక్షితంగా వారిని నడిపించే యేసు యొక్క అద్భుతాలను వాగ్దానం చేయబడినవి. అంతకన్నా మంచిది మించింది ఏమీ లేదు!

## 17 యేసు మనందరికీ ఏ అదనపు అద్భుతమైన వాగ్దానం చేస్తున్నాడు?

**"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము" (ప్రకటన 3:20).**



**జవాబు :** మనం ఆయనకు తలుపు తెరిచినప్పుడు మన జీవితాల్లోకి ప్రవేశిస్తానని యేసు వాగ్దానం చేశాడు. తన పరిశుద్ధాత్మ ద్వారా మీ హృదయపు తలుపులు తట్టువాడు యేసే. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు మరియు లోక రక్షకుడైన ఆయన, క్రమముగా ప్రేమతో దర్శించుటకు, మరియు శ్రద్ధతో కూడిన నడుపుదలను గూర్చి ఉపదేశించుటకు మీ వద్దకు వస్తాడు. యేసు ప్రభువుతో ఒక వెచ్చని, ప్రేమామయమైన, స్థిరమైన స్నేహబంధము ఏర్పరచుకొనుటకు సమమియ్యలేనంతగా మనము లోక విషయాలలో నిమగ్నమై ఉండటం ఎంత మూర్ఖత్వం! యేసు సన్నిహితులు తీర్పు దినాన తిరస్కరించబడే ప్రమాదం ఉండదు. యేసు వారిని వ్యక్తిగతంగా తన రాజ్యంలోకి ఆహ్వానిస్తాడు (మత్తయి 25:34).



## 18 యేసు ప్రభువు నీ హృదయాన్ని తట్టినప్పుడు తలుపు తీసి, ఆయన నిన్ను నడిపించే మార్గాన్ని అనుసరించడానికి సిద్ధంగా ఉండాలని నీవు ఇప్పుడే నిర్ణయించుకుంటావా?

**నీ జవాబు :** ______

### విడ్కోలు మాటలు

మా 27 స్టడీగైడ్ పత్రికల సంపుటిలో ఇది చివరి స్టడీ గైడ్ పత్రిక. మీరు యేసు ప్రభువు సన్నిధికి నడిపింపబడి ఆయనతో ఒక అద్భుతమైన నూతన బంధమును అనుభవించాలన్నదే మా ప్రేమపూర్వక అభిలాష. మీరు అనుదినము బోధకునికి దగ్గరగా నడుస్తారని త్వరలోనే ఆయన ప్రత్యక్షతయందు ఆయన మహిమాన్విత రాజ్యములోనికి కొనిపోబడే ఆ సంతోషకరమైన సమూహములో చేరతారని మేము ఆశిస్తున్నాము, మనం ఈ భూమిపై కలుసుకొనలేకపోతే, ఆ మహా ఆ మహాదినమున మేఘములలో మనము కలుసుకుందాము. పరలోకము దిశగా సాగే మీ ప్రయాణములో ఇంకా మీకు సహకరించుటకు మీరు మాకు కాల్ చేయండి లేదా వ్రాయండి. ధన్యవాదములు!

# మీరు ఆలోచించే ప్రశ్నలకు జవాబులు

## 1. దేవుడు ఫరో హృదయాన్ని కఠినపరిచాడని బైబిలు చెప్పుచున్నది (నిర్గమకాండము 9:12). ఇది సరైనదిగా అనిపించట్లేదు. దాని అర్థం ఏమిటి?

**జవాబు :** సూర్యుడు ప్రతి ఒక్కరిపై మరియు అంతటి పైన ప్రకాశించునట్లుగా దేవుని పరిశుద్ధాత్మ కూడా అందరితో వాదించును (యోహాను 1:9). మట్టిని గట్టిపరచు అదే సూర్యుడు మైనమును కూడా కరిగించును. పరిశుద్ధాత్మ మన హృదయాలపై భిన్నమైన ప్రభావాన్ని చూపుతుంది. మనం స్పందిస్తే, మన హృదయాలు మృదువుగా ఉంటాయి మరియు మనం పూర్తిగా మారిపోతాము (1 సమూయేలు 10:6). మనం ప్రతిఘటించినట్లయితే, మన హృదయాలు కఠినపడతాయి (జెకర్యా 7:12).

### ఫరో యొక్క స్పందన :

ఫరో పరిశుద్ధాత్మను ప్రతిఘటించడం ద్వారా తన హృదయాన్ని కఠినం చేసుకున్నాడు (నిర్గమకాండము 8:15, 32: 9:34). దేవుని పరిశుద్ధాత్మ ఫరోతో స్థిరముగా వాదిస్తున్నందున దేవుడు తన హృదయాన్ని కఠినతరం చేశాడని కూడా బైబిల్ మాట్లాడుతుంది. ఫరో స్థిరముగా ప్రతిఘటించినందున, అతని హృదయము సూర్యుడు మట్టిని గట్టిపరచునట్లుగా కఠినపర్చబడింది. ఫరో విన్నట్లయితే, సూర్యుడు మైనమును కరిగించునట్లుగా అతని హృదయము మెత్తబడి ఉండేది.

### యూదా మరియు పేతురు

క్రీస్తు శిష్యులైన యూదా మరియు పేతురు ఇదే సూత్రాన్ని ప్రదర్శించారు. ఇద్దరూ తీవ్రంగా పాపం చేశారు. ఒకరు ద్రోహం చేశారు, మరొకరు యేసును ఎరుగనని చెప్పారు. ఏది ఘోరమైనది? ఎవరు చెప్పగలరు? అదే వెచ్చనైన పరిశుద్ధాత్మ ఇద్దరితో వాదించెను. యూదా తనను తాను కఠినపరచుకొనెను, అతని హృదయము బండబారిపోయెను. పేతురు, మరోప్రక్క ఆత్మ స్వరమునకు చెవియొగ్గుట ద్వారా అతని హృదయము కరిగెను. అతడు నిజంగా పశ్చాత్తాపపడ్డాడు మరియు తరువాత ప్రారంభ అపొస్తలుల సంఘములో గొప్ప బోధకులలో ఒకడు అయ్యాడు. ఆయన ఆత్మ యొక్క వాదనలకు చెవి యొగ్గుటకు మరియు విధేయత చూపుటకు విరోధముగా మన హృదయములను కఠినపరచుకొనుటను గూర్చి స్థిరబుద్ధిని దయచేసే దేవుని వివేచనాత్మకమైన హెచ్చరిక కొరకు జెకర్యా 7:12, 13 వచనములను దయచేసి చదవండి.

## 2. విధేయతను ఎన్నుకునే ముందు ప్రభువు నుండి "సూచక క్రియలు" అడగడం సురక్షితమేనా??

**జవాబు :** క్రొత్త నిబంధనలో, యేసు సూచక క్రియలను అడగడానికి వ్యతిరేకంగా మాట్లాడాడు, "వ్యభిచారులైన చెడ్డ తరము వారు సూచక క్రియను అడుగుచున్నారు" అని చెప్పుచున్నాడు (మత్తయి 12:39). ఆయన సత్యమును బోధించుచు ఆనాటి కాలమునకు లేఖనముగా అందుబాటులో ఉన్న పాత నిబంధన నుండి దానిని బలపరచుచున్నాడు. ఆయన చెప్పుచున్నదంతయు బహుబాగుగా వారు అర్థము చేసికొనిరి. వారు ఆయన అద్భుతాలను కూడా చూశారు, కాని వారు ఆయనను తిరస్కరించారు. తరువాత ఆయన ఇలా అన్నాడు, "మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు వినని యెడల, మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరు" (లూకా 16:31). లేఖనము ద్వారా సమస్తమును పరీక్షించమని బైబిలు చెప్పుచున్నది (యెషయా 8:19, 20). మనం యేసు చిత్తాన్ని చేయటానికి కట్టుబడి, ఆయన నడిపించే మార్గాన్ని అనుసరిస్తే, సత్యాన్ని తప్పు నుండి గ్రహించడానికి ఆయన మనకు సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు (యోహాను 7:17).

## 3. ప్రార్థన సహాయపడని సమయం ఎప్పుడైనా ఉందా?

**జవాబు :** అవును. ఒక వ్యక్తి తెలిసి దేవునికి అవిధేయత చూపిస్తూ (కీర్తనలు 66:18) అయినా అతడు మారాలనే తలంపు లేకుండ తనను ఆశీర్వదించమని దేవునిని కోరితే, ఆ వ్యక్తి యొక్క ప్రార్థన వ్యర్థమైనది మాత్రమే కాదు, అది అసహ్యకరమైనదని (హేయమైనదని) దేవుడు చెప్పాడు (సామెతలు 28:9).



## 4. నేను పరిశుద్ధాత్మను తిరస్కరించానని మరియు నాకు పాపక్షమాపణ లేదని నేను ఆందోళన చెందుతున్నాను. మీరు నాకు సహాయం చేయగలరా?

**జవాబు :** మీరు దేవుని పరిశుద్ధాత్మను తిరస్కరించలేదు. మీరు పరితాపము నొంది ఒప్పుకొనుచున్నారు కాబట్టి మీరు దానిని తెలుసుకోవచ్చు. పరిశుద్ధాత్మ మాత్రమే మీకు పరితాపమును మరియు ఒప్పుకోలును తెచ్చును (**యోహాను 16:8-13**). పరిశుద్ధాత్మ నిన్ను వీడిపోయిన యెడల, నీ హృదయములో పరితాపము లేదా ఒప్పుకోలు రాదు. ఆనందించి ఆయనకు స్తోత్రము చెల్లించండి! ఇప్పుడే మీ జీవితమును ఆయనకు సమర్పించండి! రాబోవు దినములలో ప్రార్థనా పూర్వకముగా ఆయన వెంబడించుచు ఆయనకు విధేయత చూపండి. ఆయన నీకు విజయము దయచేసి (**1 కొరింథీయులకు 15:57**) నిన్ను సమర్థిస్తాడు (**ఫిలిప్పీయులకు 2:13**), ఆయన తిరిగి వచ్చేవరకు నిన్ను కాచి కాపాడును (**ఫిలిప్పీయులకు 1:6**).

## 5. విత్తువాని ఉపమానములో (లూకా 8:5-15), త్రోవ ప్రక్కను పడి ఆకాశపక్షుల చేత మ్రింగివేయబడిన విత్తనము అంటే ఏమిటి?

**జవాబు :** "విత్తనము దేవుని వాక్యము. త్రోవ ప్రక్కనుండువారు, వారు వినువారు గాని నమ్మి రక్షణ పొందకుండునట్లు అపవాది వచ్చి వారి హృదయములో నుండి వాక్యమెత్తికొని పోవును" (**లూకా 8:11, 12**). లేఖనములో నుండి వచ్చే క్రొత్త సత్యవెలుగు విషయమై మనము ఏమి చేయవలెనని దేవుని పరిశుద్ధాత్మ మనలను అడుగుచున్నదో మనం అర్థం చేసుకున్నప్పుడు, దానిపై వెంటనే మనం చర్య తీసుకోవాలని యేసు ఎత్తి చూపాడు. లేకపోతే, అపవాది మన మనస్సు నుండి ఆ సత్యాన్ని తొలగించే అవకాశం ఉంది.

## 6. మత్తయి 7:21-23 లో ఆయన ఉద్దేశించుచున్న ప్రజలతో "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అని ప్రభువు ఎలా చెప్పగలడు? దేవుడు అందరిని మరియు సమస్తమును ఎరిగియున్నవాడని నేను అనుకున్నాను!

**జవాబు :** ఒక వ్యక్తిని వ్యక్తిగతమైన స్నేహితునిగా ఎరిగియుండుటను గూర్చి దేవుడు ఇక్కడ సూచిస్తున్నాడు. ప్రార్థన మరియు బైబిలు అధ్యయనం ద్వారా ప్రతిరోజూ ఆయనతో సంభాషించేటప్పుడు, ఆయనను అనుసరించేటప్పుడు మరియు భూమ్మీద మిత్రుడిలాగే మన ఆనందాలను, దుఃఖాలను ఆయనతో స్వేచ్ఛగా పంచుకునేటప్పుడు మనం ఆయనను స్నేహితుడిగా ఎరిగియుంటాము. "నేను మీకాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు" అని కూడ యేసు ప్రభువు చెప్పుచున్నాడు (**యోహాను 15:14**). మత్తయి 7వ అధ్యాయములో ఉద్దేశించి చెప్పబడిన ప్రజలు ఆయన పరిశుద్ధాత్మను తిరస్కరించియున్నారు. యేసు అవసరము లేదనుకునే వారు "పాపంలో రక్షణ" లేదా "క్రియల మూలముగా రక్షణను" స్వీకరించారు. వీరు స్వయంసమృద్ధి గల ప్రజలై యుండి యేసు ప్రభువును వ్యక్తిగతముగా ఎరుగుటకు సమయము తీసుకోరు. అందువల్ల, ఆయన వారిని నిజముగా తన వ్యక్తిగత స్నేహితులుగా ఎరిగియుండలేదు లేదా తెలుసుకోలేదని వివరించాడు.

## 7. మీరు ఎఫెసీయులకు 4:30 ని వివరించగలరా?

**జవాబు :** "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచన దినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడి యున్నారు" అని వచనము చెప్పుచున్నది. ఇక్కడ పౌలు పరిశుద్ధాత్మ ఒక వ్యక్తియని సూచించుచున్నాడు, ఎందుకనగా కేవలము వ్యక్తులు మాత్రమే దుఃఖించబడతారు. అంతకన్నా ముఖ్యమైనది, ఆయన ప్రేమపూర్వక విజ్ఞప్తులను నేను తిరస్కరించడం ద్వారా క్రీస్తు పరిశుద్ధాత్మ దుఃఖించునని ఆయన ధృవీకరిస్తున్నారు. భార్య భర్త మనవులను లేదా భర్త భార్య మనవులను స్థిరముగా తిరస్కరించుట చేత వివాహబంధము శాశ్వతంగా ముగియవచ్చు కాబట్టి, ఆయన ప్రేమపూర్వక విజ్ఞప్తులకు స్పందించడానికి నిరంతరం నిరాకరించడం ద్వారా పరిశుద్ధాత్మతో మన సంబంధం శాశ్వతంగా ముగుస్తుంది.

**మీ వ్యాఖ్యలు లేదా ప్రశ్నలు ఇక్కడ వ్రాయండి**


15


16


17


18


19


20


21


22


23


24


25


26


27

**ఒక వరుస క్రమములో వ్రాయబడిన 27 స్టడీ గైడుల సెట్‌లో ఈ స్టడీ గైడ్ పత్రిక ఒకటి మాత్రమే! అద్భుతమైన సత్యములతో నిండియున్న ఈ స్టడీ గైడ్ పత్రికలు మిమ్మును మీ కుటుంబములను ప్రభావితము చేయును. వీటిలో దేనిని విడువక అన్నిటిని చదవండి!**

స్టడీ గైడ్ 15. క్రీస్తువిరోధి ఎవరు?
స్టడీ గైడ్ 16. ఆకాశము నుండి దేవదూత వర్తమానములు
స్టడీ గైడ్ 17. ముందే గీయబడిన దేవుని నమూనా – గుడారపు సేవ
స్టడీ గైడ్ 18. సరియైన సమయములో నెరవేరిన బైబిలు ప్రవచన కాలములు
స్టడీ గైడ్ 19. అంతిమ తీర్పు
స్టడీ గైడ్ 20. మృగము యొక్క ముద్ర
స్టడీ గైడ్ 21. బైబిలు ప్రవచనములో అమెరికా
స్టడీ గైడ్ 22. "వేరొక" స్త్రీ
స్టడీ గైడ్ 23. క్రీస్తు యొక్క వధువు
స్టడీ గైడ్ 24. జ్యోతిష్కులను భూతవైద్యులను దేవుడు ప్రేరేపించునా?
స్టడీ గైడ్ 25. మన నమ్మిక నిజముగా దేవుని యందున్నదా?
స్టడీ గైడ్ 26. పరివర్తన కలిగించు ప్రేమ
స్టడీ గైడ్ 27. తిరిగి రాలేని స్థితిలో పాపి

# సారాంశ పత్రము 27

**సారాంశ పత్రమును పూర్తి చేయక ముందు ఈ పత్రికను చదవండి. అన్ని ప్రశ్నలకు ఈ పత్రికలో జవాబులున్నవి. సరైన జవాబుపై గుర్తు (✓) పెట్టండి. సరైన జవాబుల సంఖ్య ప్రతి ప్రశ్నకు ఎదురుగా ఉన్న బ్రాకెట్లలో (1) ఇయ్యబడినది. పత్రమును పూరించడానికి దయచేసి ఫోన్‌లోని ప్లే స్టోర్ నుండి "అడోబీ రీడర్" యాప్‌ను ఉపయోగించండి.**

**01) ఏ పాపమైనా దేవుడు క్షమించలేని పాపంగా మారవచ్చు. (1)**

- అవును.
- కాదు.

**02) పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైన పాపం (1)**

- నరహత్య.
- దేవుణ్ణి ద్వేషించడం.
- పరిశుద్ధాత్మను తిరస్కరించడం.

**03) పరిశుద్ధాత్మ కొన్నిసార్లు పాపి నుండి వైదొలగిపోవాలి ఎందుకనగా (1)**

- పరిశుద్ధాత్మకు ఇతర పనులు ఉన్నాయి.
- పాపి యొక్క చెడు వైఖరిపై పరిశుద్ధాత్మకు ధర్మబద్ధమైన కోపం ఉంది.
- దేవుడు వేరే పని చేయమని పరిశుద్ధాత్మకు చెప్తాడు.
- పాపి పరిశుద్ధాత్మ అభ్యర్థనలకు (మనవులకు) చెవిటివాడు అయ్యాడు లేదా వినలేని స్థితిలోనికి దిగజారిపోయాడు.

**04) నీకు బాగా తెలిసి కూడా పాపంలో కొనసాగడం ద్వారా పరిశుద్ధాత్మ "ఆర్పబడవచ్చు" (1)**

- అవును.
- కాదు.

**05) ఏ పాపమైనా లేదా దూషణ అయినా క్షమించబడుతుంది అయితే నేను (1)**

- దాని గురించి తగినంతగా ప్రార్థించాలి.
- దానిని హృదయపూర్వకంగా ఒప్పుకొని విడిచిపెట్టాలి.
- చాలా రోజులు ఉపవాసముండాలి.
- నమ్మకంగా సాక్ష్యమివ్వాలి.

**06) పరిశుద్ధాత్మ లేకుండా, ఎవ్వరూ పాపానికి దుఃఖపడరు, లేదా ఎవ్వరూ మారుమనస్సు పొందరు. (1)**

- సత్యము.
- అసత్యము.

**07) రక్షణకు హామీ కొన్నిసార్లు నకిలీ కావచ్చు. తాము రక్షింపబడ్డామని నిశ్చయించుకున్న కొంతమంది వాస్తవానికి నశించిపోయారు. (1)**

- అవును.
- కాదు.

**08) యోహాను 16:8, 13 ప్రకారం పరిశుద్ధాత్మ చేసే పనులను గుర్తించండి. (2)**

- ఎలా పాడాలో నేర్పును.
- నాకు ప్రవచన వరము ఇచ్చును.
- నన్ను సంతోషముగా ఉంచును.
- నా పాపాన్ని ఒప్పించును.
- నన్ను సత్యానికి నడిపించును.

**09) పరిశుద్ధాత్మ నాకు క్రొత్త సత్యాన్ని రుజువు చేసినప్పుడు లేదా నా జీవితంలో ఒక పాపాన్ని ఎత్తి చూపినప్పుడు, నేను (1)**

- దాని గురించి పాస్టరు గారిని అడగాలి.
- ఒక మానసిక వైద్యున్ని కలవాలి.
- ఒక సూచకక్రియ కొరకు దేవుణ్ణి అడగాలి.
- ఏ సందేహం లేకుండా ఆత్మ యొక్క నడిపింపును అనుసరించాలి.
- రూపాయి బిళ్ళతో టాసు వేసి చూడాలి.

**10) పరిశుద్ధాత్మను తన నుండి తీసివేయవద్దని దావీదు దేవునితో ఎందుకు వేడుకున్నాడు? (1)**

- ఎందుకనగా పరిశుద్ధాత్మ అతని వీణ వాయించటానికి సహాయపడెను.
- ఎందుకనగా పరిశుద్ధాత్మ తన ప్రాణాలను తీయునేమోనని అతడు భయపడ్డాడు.
- ఎందుకనగా పరిశుద్ధాత్మ అతని నుండి బయలుదేరితే అతడు నశించిన వ్యక్తి అవుతాడని అతనికి తెలుసు.

తరువాతి పేజీలో కొనసాగించండి ▼▼

11) మత్తయి 7:21–23 ప్రకారం, ఒక వ్యక్తి అద్భుతాలు చేయడం, దెయ్యాలను వెళ్లగొట్టడం, యేసు నామంలో ప్రవచించడం మరియు ఆయనను ప్రభువు అని ఒప్పుకోవడం తీర్పు దినమందు సరిపోదు. ఖచ్చితంగా ఏమి అవసరమని యేసు చెప్పాడు? (1)

- ☐ ఎక్కువగా సాక్ష్యమివ్వడం.
- ☐ బహిరంగంగా తరచు ప్రార్థించడం.
- ☐ తరచుగా ఉపవాసం చేయడం.
- ☐ సంఘానికి క్రమం తప్పకుండా హాజరుకావడం.
- ☐ పరలోకపు తండ్రి చిత్తాన్ని చేయడం.

12) 2 థెస్సలొనీకయులకు 2:10–12 ప్రకారం, సత్యాన్ని స్వీకరించడానికి నిరాకరించేవారికి ఏమి జరుగుతుంది? (1)

- ☐ వారు ఏది ఏమైనప్పటికీ రక్షింపబడతారు.
- ☐ దేవుడు నిర్ణయం మార్చుకోమని వారిని అడుగుతాడు.
- ☐ దేవుడు వారికి మోసము చేసే శక్తిని పంపుతాడు, అప్పుడు అబద్ధాన్ని నిజమని వారు నమ్ముతారు.

13) తీర్పు దినమందు "నేను నిన్ను ఎన్నడును ఎరుగను" అని ప్రభువు చెప్పినప్పుడు, ఆయన అర్థం (1)

- ☐ ఆ వ్యక్తి ఎవరో ఆయనకు తెలియదు.
- ☐ ముఖం గుర్తుపట్టేలా ఉంది, కాని ఆయన పేరును మరచిపోయాడు.
- ☐ ఆ వ్యక్తి సన్నిహిత స్నేహితుడిగా ఆయనను ఎరిగి తెలుసుకోవడానికి ఎప్పుడూ సమయం తీసుకోలేదు.

14) యేసు, క్రొత్త నిబంధనలో, సూచకక్రియలు అడగటానికి వ్యతిరేకంగా బోధించాడు. (1)

- ☐ అవును.
- ☐ కాదు.

15) యేసు తన పరిశుద్ధాత్మ ద్వారా నీతో మాట్లాడేటప్పుడు ఎల్లప్పుడూ వినడానికి మరియు శ్రద్ధ వహించడానికి నీవు ఇప్పుడే నిర్ణయించుకుంటావా?

- ☐ అవును.
- ☐ కాదు.

**పైన ఇయ్యబడిన అన్ని ప్రశ్నలకు ఖచ్చితముగా సమాధానమివ్వండి!**

AMAZING FACTS
India

**నమోదు అవ్వడానికి మీ పేరు, ఈ-మెయిల్ మరియు ఫోన్ నంబర్‌ను నమోదు చేయండి.**
**మీ తదుపరి ఉచిత స్టడీ గైడ్ పత్రికను పొందుకోవడానికి "సమర్పించు" బటన్‌పై క్లిక్ చేయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మీ పేరు : | | | | | |
| మీ ఈ-మెయిల్ : | | | | | |
| మీ ఫోన్ నెంబర్ : | | | | | |
| మీ చిరునామా : | | | | | |
| మండలం, జిల్లా : | | రాష్ట్రం : | | దేశము : | India |
| పిన్ కోడ్ : | | వయస్సు : | | లింగం : | |

సమర్పించు

మీ సంప్రదింపు సమాచారాన్ని నవీకరించండి


www.AmazingFacts.org • www.AmazingFactsIndia.org • TeluguBibleSchool@AFTV.in
© 2020 Amazing Facts India • All Rights Reserved • Printed in India • +91 9169164480